# "మగువ మనసు"

ఆరోజే పెద్దమామయ్య దగ్గరనుండి చిన్నమామయ్యకు ఉత్తరం వచ్చింది. చిన్నమామయ్య క్యాంప్‌లో ఉన్నాడు. చిన్నత్త ఉత్తరం విప్పిచదువుకుని వంటింట్లో వున్న అమ్మ దగ్గరకు వెళ్ళింది. సాధారణంగా అత్తయ్య వంటగదిలోకిరాదు. అమ్మ అత్తయ్యకు పీటవేసి "కూర్చో" మని చెప్పింది.

"మీ పెద్ద తమ్ముడు ఉత్తరం వ్రాశాడు వదినా! మూర్తికి ఉద్యోగం వచ్చిందట. అందుచేత ఈ వేసంగిలో మూర్తికి, లలితకి ముడి పెట్టేద్దామని వ్రాసారు" అంది అత్తయ్య మంచినీళ్ళు తాగటానికి వెళ్ళిన అక్కను చూస్తూ.

వెంటనే అక్క మొహం నల్లబడింది. అసలు అత్తయ్య మాట అంటేనే కోపం అక్కకు. ఏ మాట మాట్లాడినా వుల్లివిరిచి పెట్టినట్లు మాటాడుతుందని, అత్తయ్యవేపు విసురుగా చూస్తూ వస్తున్న కన్నీళ్ళని బలవంతాన ఆపుకుంటూ తనగదిలోకివెళ్ళి తలుపులు వేసుకుంది అక్క.

అమ్మ ఆలోచనలోపడింది. పెళ్ళికి కావలసిన వస్తువులు చేయవలసిన విధానం ఏమిటో లెక్కలు. ఆవిడ గొడవలో ఆవిడుంది చిన్నగానవ్వుకుంటూ అత్తయ్య తన గదిలోకి వెళ్ళిపోయింది.

భోజనాల వేళయింది. చిన్నమామయ్య సంతానమయిన పాప, బాబులకు అమ్మ అన్నం పెట్టింది అత్తయ్య యథాప్రకారం తన గదిలోనే భోంచేసింది. అక్కయ్య గది దాటి బయటకురాలేదు. తమ్ముడు ఆకలవుతోందని గొడవ చేస్తున్నాడు లలితనుకూడా పిలువు చిన్నా! మీ ముగ్గురికీ ఒకేసారి వడ్డిస్తాను" అంది అమ్మనాతో ఆ

గది తలుపుదగ్గర నిలబడి "అక్కా తలుపుతీయి. అమ్మ భోజనానికి పిలుస్తోంది" అన్నాను.

"నేనిప్పుడుతినను మీరు భోంచేయండి" అంది అక్క లోపలనుండి. అలసిపోయిన అమ్మను విసిగించటం భావ్యం కాదు. త్వరగారా వడ్డిస్తోంది అమ్మ" అంటూ అక్కడినుండి వెళ్ళిపోయాను.

మొహం కడుక్కుని వచ్చి మౌనంగా భోజనం ముగించింది. అక్క. చేతులు కడుక్కుంటూ "పైకి వెడదాం వస్తావా చిన్నా" అంది. "పద" అంటూ యిద్దరం డాబామీదికి వెళ్ళాము. ఈ వుచ్చునుండి తప్పించుకొనే మార్గం ఏదన్నా ఉంటేచెప్పు చిన్నా" అంది అక్క కూర్చుంటూ

"ఏమిటి, మూర్తి మామయ్యతో పెళ్ళి విషయమా" అన్నాను. అదేనని తెలిసి కూడా

**సి. భారతి**

"అవును. అదే చిన్నా ఇవ్వాళ ఏదో ఉత్తరం కూడా వచ్చినట్లుంది"

"అదే అయితే దిగులెందుకక్కా. అనవసరంగా ఏమేమో ఊహించుకుని భయపడుతున్నావు"

"మూర్తి మామయ్య స్వార్థపరుడు చిన్నా"

"అని నీవెలా తెలుసుకున్నావు"

"నిజంగా స్వార్థం లేని వాడయితే నన్ను పెండ్లిచేసుకున్నప్పుడు నిన్ను, అమ్మనీ, తన దగ్గర ఉంచుకోవటానికేం"

"అపరిమితమయిన 'దయ' అయితే నీకుంది కాని, వాస్తవం గ్రహించే విచక్షణ లేదక్కా. సంవత్సరం క్రితం చదువు పూర్తిచేసి మొన్ననే ఉద్యోగం సంపాదించిన మామయ్య ముందుగానే అందరినీ తను తీసుకువెళ్తానని ప్రగల్భాలు ఎలాచెపుతాడు?

"అదికాదు చెల్లీ, నాకు పెళ్ళి చేసుకోవాలని లేదు. ముందు మిమ్మల్ని బానిసత్వం నుండి విముక్తి చేయాలమ్మా. నేనేదన్నా ఉద్యోగం చేస్తే మనందరం విడిగా ఉండవచ్చు ఎన్నాళ్ళని అమ్మ ఆ వంటింటిని అతుక్కుపోతుంది? ఆమెకు విశ్రాంతి అవసరం కదా! గదిదాటి బయటకు రాని ఈ రాణిగారి రాణివాసం ఎలాచేస్తారో చూద్దాం" అంది అక్క

అక్కలో దయ, కోపం రెండూ కూడా ఎక్కువగానే ఉన్నాయి. అమ్మ విషయం తలుచుకుంటే ఎంత ఆర్ద్రంగా మారిపోతుందో అత్తవిషయం తలిస్తే అంత కఠినంగా మారిపోతుంది,

ఇంట్లో పనులన్నీ అమ్మా, నేను చేయవలసి వస్తుందని, స్కూలు ఫైనల్ దాటిన తరువాత అక్కను చదవొద్దన్నారని, మా అవసరాలు చాలా ఆలస్యంగా గమనిస్తారని అక్కకు కోపం. కాని నాకు చాలామంది మీద మామయ్యలు చాలా "దయ" కలవారేనని అనిపిస్తోంది. పెద్దమామయ్య తన గంపెడసంసారమే కాక అమ్మమని, పెళ్ళి కావలసిన పిన్నిని తనదగ్గరే ఉంచుకున్నాడు. మూర్తి మామయ్యకు చదువు చెప్పించింది పెద్దమామయ్యే ఇక చిన్నమామయ్య దగ్గర నాన్నగారు కరువయిన దగ్గరనుండి మేముంటున్నాము. రోజు రోజుకీ ఆకాశాన్నంటుతున్న ధరలతో నలుగురు మనుష్యులను పోషించాలంటే ఎంతో ఓర్పుంటేనేకాని సాధ్యం కాదు. మంది ఎక్కువయితే మట్టిగ

(తరువాయి 19వ పేజీలో)

RATNAM'SN-OIL
(పైపూతకు మాత్రమే)

అంగ నరములు బలహీనతచెంది, చిన్న వయసులో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతిగలది 1 సీసా రూ. 11-లు. వి.పి 1-60 కావలసిన వారు అడ్రసు పంపేది. ఇందులో స్పెషల్ రకము అర్జంటు గుణము నకు రూ.25-00లు. వి. పి. రూ.2-00

డాక్టర్ రత్నం సన్స్
(Estd 1904)
మలకపేట బిల్డింగ్స్,
అజంపురా మార్కెట్ వద్ద,
హైదరాబాదు-36 ఆంధ్రప్రదేశ్

## మగువ మనసు

(7 పుట తరువాయి)

పలచనయినట్లు మామూలంగా అత్తయ్యా వాళ్ళ సుఖాలు తక్కువలేవా? కాని అక్క యిదంతా ఆలోచించదు. అనారోగ్యంతో యింటి పనంతా అమ్మ చేస్తున్నపుడు ఆమె కోపం కట్టలు తెగుతుంది." అక్కా తండ్రి లేని నిర్భాగ్యులం. పెద్ద, పెద ఆసులు లేని పేదలం "అంటూ వారించితే ఆమె మామూలుస్థితికి రాదు.

"ఏమిటి చిన్నా ఆలోచనలో పడినట్లున్నావే" అంది అక్క "ఏమి లేదక్కా అనవసరంగా కోపం తెచ్చుకుంటున్నావుకాని ఎక్కడికివెళ్ళినా మన పనులు మనకు తప్పుతాయా? పైగా నీకు ఉద్యోగం ఎలాదొరుకుతుంది. ఒకవేళ దొరికినా ఎప్పుడో ఒకసారి పెళ్ళి చేసుకోవలసిందేకదా! అప్పుడు నీకు కట్నం లేకుండా వరుడెలా దొరుకుతాడు? వీటన్నిటికి అమ్మ ఒప్పుకుంటుందా! ఇప్పుడు నీవీ వెళ్ళికాదంటే రేపే అమ్మ మంచం పట్టటం ఖాయం. ఇప్పుడసలు మూర్తిమామయ్య నిన్ను చేసుకుంటాననటమే అదృష్టం లేకపోతే ధనరాసులు లేని మనమొఖాలు ఎవరు చూస్తారక్కా? మూర్తి మామయ్యలో ఏం లోపం ఉందని నీవలా బాధపడటం నాకర్థం కాకుండా ఉంది"

"అవతలివ్యక్తి సహృదయుడై ఉండాలని కోరటం తప్పులేదుకదా." "ఎదుట ఉన్నవారి సహృదయతని గుర్తించలేని నీవు పరాయివ్యక్తి సహృదయతని గుర్తించగలననుకోవటం పొరపాటు" నా మాట కొంచెం కోపంగానే ఉంది.

అక్కతో నేనిలా అనటం తప్పో ఒప్పో నాకు తెలియదు కాని పరిస్థితిని గమనించి మాత్రం అన్నాను. ఆడపిల్ల కాస్త ఎదిగిందంటే చాలు తల్లిపడే అవస్థ చిత్రంగా ఉంటుంది. అదే మాబోటి వాళ్ళయితే అదే దసగా ఉంటుంది. అక్కకుసంబంధాలు వెతకటానికి నాన్నగారు లేరు. ఉద్యోగపు బాధ్యతలతోనే సరిపోయే మామయ్యలు శ్రద్ధ తీసుకుని అక్క పెండ్లిచేసినప్పటి మాటలు కదా! మూర్తి మామయ్యను గురించి అమ్మకి చాలా రోజులనుండి మనసులో ఉంది కాని తన అశక్తత గమనించి అడగలేకపోయింది. అమ్మమ్మ ప్రోత్సాహంతో మామయ్య అక్కను వివాహం చేసుకుంటానన్నప్పుడు అమ్మ కండ్లనుండి ఆనందబాష్పాలురాలాయి.

అమ్మపరిస్థితి అలాఉంటే అక్క యిలా మాట్లాడుతోంది. "అమ్మతో చెప్పి నీవేమి సహాయం చేయలేనంటావ్" అంది అక్క కోపంగా

"సారీ" అన్నాను

"అందరూ మనవాళ్ళే అనుకుంటాము సమయమొస్తే కాని ఎవరెలాంటివారైనదీ అర్థంకాదు"

"నీకెలానన్నా అర్థంకాని ఏం చేస్తాం. ఆప్తులయినవాళ్ళకి చేదయినా సరే మంచి మందే యివ్వాలి"

"అందరూ ఆప్తులే. ఈ పీడవదలటానికి ఒక్కటే మార్గం."

"నువ్వనబోయేదేమిటో తెలుసు. దేంట్లోనైనా పడిచస్తాననే వివేకం వున్నవాళ్ళెవరూ చచ్చిసాధించరు. బ్రతికి సాధిస్తారు."

మామధ్య జరిగిన సంభాషణలు అమ్మకి చెప్పాను. ఆవేశపరురాలని అమ్మ అక్కని ఏవిషయంలోనూ సంప్రదించదు. ఆమెకు చిన్నదాన్నయినా నేనే సలహాదారుని.

అక్కతో అలా అన్నానేగాని ఒకవేళ నిజంగా అక్కకి యిషం లేదేమో ఏదన్నా అఘాయిత్యం చేస్తుందేమో! అక్కతో మొదట్నుంచీవచ్చిన గొడవే యిది. తనకేం కావాలో ఏది అనవసరమో గ్రహించలేము. ఆవేశం మాత్రం జాస్తి ఎవరినైనా ప్రేమిందేమోనంటే బొత్తిగా అటువంటి అవకాశం లేదు నా భయాన్ని అమ్మకూడా త్రోసిపుచ్చింది. అమ్మ, నేను పెండ్లిపనులు ఆసక్తిగా చేస్తున్నాము. అక్క ముభావంగా అప్పుడప్పుడు కోపంగా దాదాపు మాట్లాడకుండానే ఉంటోంది. పెండ్లికూతురు ఉత్సాహంగా లేకుండానే పెండ్లిజరిగింది. మూర్తి మామయ్య చాలాసరదా మనిషి. అక్కయ్య చిరాకులు, పరాకులు ప్రదర్శించినా పాపం నొచ్చుకోలేదు.

అక్క మూర్తి మామయ్యతో వెళ్ళిపోయింది.

వెళ్ళినతరువాత చాలారోజులు ఉత్తరం కూడా వ్రాయలేదు. చిన్నమామయ్య ఎప్పుడైనా వెళ్ళిరావటంతో కబుర్లు తెలుస్తుండేవి. కాని అక్క మానసికస్థితి ఏమిటో మాత్రం నాకు తెలియలేదు. అమ్మ సంతోషంగానే ఉంటోంది. కొద్దిరోజుల్లో అమ్మ మనవడిని ఎత్తబోతోందని తెలిసింది. అక్కకి పుట్టబోయే చిన్నిపాపాయిని గురించి ఆలోచిస్తూ గడిపినా అక్క నాకు ఒక ఉత్తరం కూడా వ్రాయలేదని గుర్తుకొచ్చి బాధకలిగించేది. త్వరలోనే అక్కా, బావరాబోతున్నారని తెలిసింది. బావగారిసంపాదన ఎంతపొదుపు చేసి మిగిల్చిందో కాని చాలావస్తువులు తెచ్చింది మాకు అక్క ఇంటికి వచ్చిన తరువాత కాసేపు మాట్లాడింది అక్క. ఆ మాటలు "ఈ సంతోషజీవితానికి కారణం నీవే నీ సలహా అమూల్యం. ఆప్తులయిన వాళ్ళకి బాధ కలిగించినా మంచి మందే యివ్వాలి" నా ముందు నిలబడి అక్క నాతో అంటూంటే మాబావగారు నా వెనుక నిలబడి నవ్వుతున్నారు.

ఆ తరువాత తెలిసింది. అక్కజీవితాన్ని సమన్వయం చేసుకుని అందరిని అర్థం చేసుకోగలుగుతోందని. ఈసారి చిన్నత్తయ్యతో కూడా ఆప్యాయంగా మాట్లాడగలిగింది. ★

enco PROCESS
COLOUR, HALFTONE LINE &
CINEMA SLIDES BLOCK MAKERS
4-4-242/1 Opp: BOMBAY LODGE
SULTAN BAZAR HYDERABAD – 1